www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 7 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 31,మంగళవారం,మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 7 | Rangareddy | Editor : Yela Purushotham | 31,Tuesday,March,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## తూప్రాన్‌లో ఆశా వర్కర్ల గర్జన

**ఉద్యోగ భద్రత కోసం భారీ నిరసన ర్యాలీ**
**“పర్మనెంట్ చేయాలి -కనీస వేతనం అమలు చేయాలి” అంటూ డిమాండ్**
**పెండింగ్ చెల్లింపులు వెంటనే విడుదల చేయాలంటూ వినతిపత్రం.**
**కరోనా సమయంలో సేవలకూ గుర్తింపు లేదంటూ ఆవేదన.**



మెదక్ బ్యూరో : నగర నిజం :తూప్రాన్, మార్చి 30 (ప్రతినిధి):తూప్రాన్ పట్టణం సోమవారం ఆశా వర్కర్ల నినాదాలతో మార్మోగింది. గ్రామీణ ఆరోగ్య సేవలలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు భారీ సంఖ్యలో ఒక్కటై నిరసన ర్యాలీ నిర్వహించారు. “ఉద్యోగ భద్రత కల్పించాలి -- పర్మనెంట్ చేయాలి” అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది.ఆశా వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో తాము ముందుండి పనిచేస్తున్నప్పటికీ సరైన గుర్తింపు, భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ నుంచి పిల్లల టీకాలు, వ్యాధుల సర్వేలు, అవగాహన కార్యక్రమాల వరకు తమ సేవలు ఎంతో కీలకమని తెలిపారు.కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసినప్పటికీ ఇప్పటికీ తాత్కాలిక ఉద్యోగులుగానే కొనసాగించడం అన్యాయమని అన్నారు. తక్కువ పారితోషికం, ఆలస్యమైన చెల్లింపుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పనిభారం పెరుగుతున్న నేపథ్యంలో అదనపు సిబ్బంది నియామకం కూడా అవసరమని పేర్కొన్నారు.ర్యాలీ అనంతరం స్థానిక అధికారులకు వినతిపత్రం అందజేసి, సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఘన ఆహ్వానం



మెదక్ జిల్లా, మార్చి 30 ప్రతినిధి:మెదక్ జిల్లా తూప్రాన్ చెరువు కట్టపై వెలసిన స్వయంభు వీరాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులకు హనుమాన్ మాలధారణ స్వాములు మర్యాద పూర్వకంగా అందజేశారు.ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీఓ జయచంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో, డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగాకృష్ణ, ఎస్సై గంగరాజు,అలాగే తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ శివ గౌడ్ తదితరులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, నాగరాజు యాదవ్, కోటేశ్వరరావు,గడ్డం ప్రశాంత్ కుమార్ మరియు హనుమాన్ మాలధారణ స్వాములు పాల్గొన్నారు. ఆహ్వానాన్ని స్వీకరించిన అధికారులు ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఎర్రకుంట శిఖం కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు


**ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలంటూ**
**మాజీ ఎంపీపీ విగ్రహం శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి**



మెదక్ బ్యూరో: నగర నిజం: , మార్చి 30: పెద్ద శంకరంపేట మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో ఎర్రకుంట శిఖం భూములపై జరుగుతున్న కబ్జాలపై మాజీ ఎంపీపీ విగ్రహం శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 258లో మొత్తం రెండు ఎకరాల 27 గుంటల శిఖం భూమి ఉండగా, అందులో సుమారు రెండు ఎకరాలు అక్రమంగా ఆక్రమించబడినట్లు తెలిపారు.ఇక మిగతా సర్వే నంబర్లు 2005, 20056, 260లో కూడా అనుమతి లేకుండా కట్టడాలు నిర్మించడం జరుగుతుందని, శిఖం భూమిలోనే 40 అడుగుల రహదారులు వేసినట్లు ఆయన ఆరోపించారు. తిరుమలపూర్ గ్రామ సర్వే నంబర్ 1లో సుమారు 19 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ఆ భూమిని పేదలకు పంచాలని కలెక్టర్‌ను కోరారు.అలాగే, పంచాయతీ అధికారులు హౌస్ నంబర్లు ఇచ్చి, పీటీఐ నంబర్లతో రిజిస్ట్రేషన్లు జరిపినట్లు తెలిపారు. గతంలో ఈ విషయంపై విచారణకు సంబంధించి అధికారులు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు.రెవెన్యూ రికార్డులు లేని వ్యక్తులు సైతం ఓనర్‌షిప్ సర్టిఫికెట్లు పొందుతూ, అక్రమంగా ప్లాట్లు అమ్ముతున్నారని ఆరోపించారు. ఏడాది క్రితమే డీపీఓకు విచారణ ఆదేశాలు ఇచ్చినా, ఇప్పటివరకు ఎలాంటి నివేదిక ఇవ్వలేదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ డిపిఓ యాదయ్యను వారం లోపలే విచారణ జరిపించాలని ప్రజావాణిలో తెలిపారు.ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆ భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని శ్రీనివాస్ గౌడ్ కలెక్టరేట్‌లో మీడియాతో కోరారు.ఈ కార్యక్రమంలో మహంకాళి కృష్ణమూర్తి, గాండ్ల సాయిలు, పల్లిబోయిన మాణిక్యం, నరేష్ గుప్తా, లోకేష్ గౌడ్, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం తై బజార్ (అంగడి) వేలం రూ,7, లక్షల 80, వేలు





మహేశ్వరం మార్చి 30 నగరనిజం :మహేశ్వరం తైబజార్ (అంగడి)వేలాన్ని నిర్వహించామని మహేశ్వరం పంచాయతీ కార్యదర్శి సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహించే తైబజర్ (అంగడి) మేకల సంత 2026, 27 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించామన్నారు. తైబజార్ వేలంపాటలో మహేశ్వరం గ్రామానికి చెందిన మిద్దింటి సిద్దు రూ,7 లక్షల 80, వేలకు దక్కించుకున్నారని తెలిపారు. అలాగే కూరగాయల మార్కెట్ ను ఏపూరి ప్రభాకర్ రూ, 2 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎంపీడీవో శైలజ, మండల పంచాయతీ అధికారి ఎన్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జోరల రమేష్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## ప్రజావాణికి 50 ఆర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజావాణి ఎ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు.**



మెదక్ బ్యూరో: నగర నిజం: సంగారెడ్డి, మార్చి 30 :సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి,పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్‌జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఆర్జికి ప్రాధాన్యత నిచ్చి సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలన్నారు.ప్రజావాణిలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతి, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, బీసీ అభివృద్ధి శాఖలు, నీటి పారుదల, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బెండ్రి, మున్సిపాలిటీలు, ఉపాధి తదితర శాఖలకు సంబంధించి 50 ఆర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి రేవంత్ సర్కార్ పెద్దపీట - గడ్డం శేఖర్ యాదవ్-

**శంషాబాద్ (మం) లోని నర్కూడ పీహెచ్ సీ సెంటర్ లో మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**







రాజేంద్రనగర్, మార్చి 30(నగరనిజం ప్రతినిధి):రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ చెప్పారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నర్కూడ లోని పీహెచ్సీ సెంటర్ లో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సోమవారం నాడు వైద్యాధికారిని డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను స్థానిక సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ కు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య సారధ్యంలోని వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం శేఖర్ యాదవ్..... పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులను నిర్వహిస్తోందని చెప్పారు. పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆరోగ్యం పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రభుత్వం హెల్త్ క్యాంపులను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్కూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య,స్థానిక మాజీ ఎంపీటీసీ దొంత గౌతమి అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్, పంచాయతీ వార్డు సభ్యులు బూరుకుంట నాగేష్, చౌట రాజు, లింగం నవీన్, గూడెపు లక్ష్మణ్, పులిమామిడి శ్రీకాంత్, తదితర ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మీయుల సమక్షంలో జర్నలిస్టు అంజిబాబు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు.**
**ఆచార్యులు, అధ్యాపకుల ఆశీస్సులు.**




కూకట్పల్లి మార్చి 30,(నగర నిజం ప్రతినిధి) :సీనియర్ జర్నలిస్టు అంజిబాబు నాగుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో జర్నలిజంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఆయనకు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులు,ఆత్మీయులు అంజిబాబుతో కేకు కట్ చేయించి వేడుక జరిపారు. నిండునూరేళ్ల ఆరోగ్యంగా,ఆనందంగా జీవించాలని కోరుకుంటూ అభినందించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, జానపద విభాగం డీన్ విజయ్ పాల్, జర్నలిజం అధ్యాపకులు డా. షేక్ హసీనా, షేక్ షమీర్, గోపాల్ ఇతర పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.శుభాకాంక్షల వెల్లువ:అందరితోనూ ఆత్మీయంగా, కలివిడిగా ఉండే అంజిబాబుకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువలా వచ్చాయి. "స్నేహశీలి, అనుబంధం ఆత్మీయతలు కలగలసిన స్వచ్ఛమైన ప్రేమ ఆప్యాయతలు పంచే నిత్యసంతోషి సోదరుడు అంజిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆ దేవుని ఆశీస్సులు నిత్యం నీపై ఉండాలని,నీ చదువులో, వృత్తిలో, పని పాటల్లో విజయాలను ఆస్వాదిస్తూ అనేక పుట్టినరోజులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని,మీ కుటుంబం ఫలించి విస్తరించాలని, దేవుని కృప నిండుగా మీకు ఉండాలని ఆశిస్తున్నా.." అంటూ న్యాయవాది, జర్నలిస్టు మిత్రుడు కొండూరి కోటిబాబు, "హ్యాపీ బర్త్డే ఏఅంజిబాబు ఎంసిజె అన్నయ్య" అంటూ లవన్కుమార్, "మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ అఫ్ ది డే అంజిబాబు సార్ .." అంటూ జర్నలిజం మిత్రురాలు వై.నదియా,"మంచోడు, మృధు స్వభావి, సెల్ఫీ స్టార్ అంజిబాబు బ్రదర్ కు హ్యాపీ పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ తెలుగుప్రభ డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ ప్రశాంత్, అలాగే.. స్నేహశీలి.. స్వచ్ఛమైన మనసు.. మనిషి అయిన అంజిబాబుకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఇతర మిత్రులు,ఈనాడు,ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణకు చెందిన కొందరు జర్నలిస్టు మిత్రులు అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మిత్రుడు, వివేకానంద్ నగర్లోని ఏరువాక టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు అనిల్ అంజిబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీ ప్రేమాభిమానాలకు హృదయపూర్వక ధన్యవాదాలు:నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై మీరు చూపే ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడిని, మీ ఆశీస్సులు, దీవెనలు, నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను.. అంటూ జర్నలిస్టు అంజిబాబు నాగుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# సి.ఎం.ఎలో మెరిసిన అఖిల నాగ రమ్య

**బెంగళూరు వేదికపై సత్తా చాటిన ఖమ్మం అమ్మాయి**
**తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం**




ఖమ్మం, (నగర నిజం బ్యూరో)మార్చి 30:ఖమ్మం నగరానికి చెందిన విద్యార్థిని అర్వపల్లి అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, బెంగళూరు వేదికపై ప్రశంసలు అందుకుని జిల్లా ఖ్యాతిని చాటింది. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె ఈ విజయంతో తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించడమే కాకుండా, అనేక మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది.ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన అర్వపల్లి నగేష్ – – శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె అయిన అఖిల నాగ రమ్య చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచింది. మౌంట్ ఫోర్ట్ స్కూల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి, పదో తరగతిలో 9.5 జీపీఏతో పాఠశాల టాపర్గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లోనూ అగ్రశ్రేణి ఫలితాలు సాధించింది.ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా గుంటూరులోని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగళూరులో జరిగిన గౌరవ కార్యక్రమంలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ, 'నా విజయానికి ప్రధాన కారణం నా తల్లిదండ్రులే. వారి కష్టం, ప్రోత్సాహమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి. నా విజయం వారికే అంకితం' అని తెలిపింది.అఖిల నాగ రమ్య విజయం పట్ల స్థానికులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె చెల్లెలు యువ నాగశ్రీ ప్రస్తుతం గుంటూరులో చార్టెడ్ అకౌంటెన్సీ (సి.ఏ) కోర్సు అభ్యసిస్తుండటం కుటుంబంలో విద్యాపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. సంకల్పం, కృషి, కుటుంబ సహకారం ఉంటే ఎంతటి ఉన్నత స్థాయికైనా చేరుకోవచ్చని అఖిల విజయం మరోసారి నిరూపించింది.

## తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ సర్పంచులు , ఉప సర్పంచ్లు , మున్సిపల్ కౌన్సిలకు అభినందన సన్మానం మహోత్సవ కార్యక్రమం





ఖమ్మం: (నగర నిజాం బ్యూరో )మార్చి 30,ఖమ్మం మధుర నగర్ శ్రీ గోకుల కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో ఖమ్మం జిల్లాలోనే యాదవ సర్పంచులు , ఉప సర్పంచ్లు మరియు మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ లకు తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యాదవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణ యాదవ్ పాల్గొని మాట్లాడారు . విజయం సాధించిన ప్రజా ప్రతినిధులందరికీ శుభాకాంక్షలు తెలిపారు . తమ తమ గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేసుకొని రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా సంఘం జిల్లా కార్యదర్శి, వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య వ్యవహరించారు . అతిథులుగా బీసీ సంఘం నేతలు ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్, గుండాల(ఆర్జెసి) కృష్ణ , గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్ , ఆర్క హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ బిశం వెంకటేశం యాదవ్ , తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మేకల సుగుణ రావు యాదవ్, జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , బిఆర్ఎస్ నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, మహిళా జిల్లా కార్యదర్శి ముక్కాల కమల యాదవ్ ,జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, మాజీ జెడ్పీటిసి. మలీదు హైమావతి , మాజీ ఎంపీపీ బండి సత్యం , యాదవ సంఘం ప్రముఖులు చావలి నాగరాజు యాదవ్, చిత్తూరు శ్రీనివాసరావు యాదవ్ , ఆలా ప్రసాద్ యాదవ్ , ఎరగోర్ల రామారావు యాదవ్ , చావలి రామరాజు యాదవ్ , ఎర్రబోయిన గోవింద రావు యాదవ్ , పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్ , మాయర గంగయ్య యాదవ్ , పెరుగు వెంకటరమణ యాదవ్ , సర్పంచులు బట్ట అంజన్ బాబు, ఖమ్మంపాడు , దూదిపాల రాంబాబు (సత్తుపల్లి కౌన్సిలర్) , సింగాల బిక్షం యాదవ్ , దొంగల తిరుపతిరావు యాదవ్ , పోడేటి లింగరాజు యాదవ్ ,చింతలచెరువు కోటేశ్వరరావు, పెద్ద బీరెల్లి,తెల్లబోయిన నాగేశ్వరరావు, (ఆలపాడు)బట్టు నరసింహారావు,తోటకూర వీరబాబు, జవ్వాజి నాగరాజు, ధనియాకుల వీరస్వామి, యాదాల నాగేశ్వరరావు,అమరబోయిన వీరబాబు, పోతురాజు పురుషోత్తం, మీగడ కన్నయ్య, దాసరి వెంకన్న, బత్తుల వీరస్వామి(చేగుమ్మ సర్పంచ్), బుర్ర కృష్ణ (తురకగూడెం సర్పంచ్), రాసాల మోహన్ రావు, ఆవుల నరసింహారావు, బసవపురం సర్పంచ్, లోయ ఉపేందర్, నరసింహపురం సర్పంచ్ ,దొడ్డ వీరబాబు, ఉప సర్పంచ్, జవ్వాజి అశ్విని తాటిపూడి సర్పంచ్ , కొరివి రాంబాబు ముసలమడుగు వైస్ సర్పంచ్ , ఓపెన్ బోయిన అచ్చయ్య పాతర్లపాడు సర్పంచ్, చిన్ని కృష్ణయ్య మర్లపాడు సర్పంచ్ , పరశురాముడు లింగన్నపాలెం సర్పంచ్ , గోరంట్ల శ్రీదేవి వైరా కౌన్సిలర్ , రాచబంటి బలరామయ్య వైరా కౌన్సిలర్ , వాకదాని శ్రీనివాసరావు ఉపసర్పంచ్ , గుమ్మ స్వరూప ఉపసర్పంచ్, సిహెచ్ నరసింహారావు ఉపసర్పంచ్,తదితర యాదవ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ**
**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం:(నగర నిజం బ్యూరో )మార్చి –30:ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 1594 మంది అభ్యర్థులకు ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, 1755 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అనువుగా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, టాస్ జిల్లా కో ఆర్డినేటర్ కే మంగపతి రావు, సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, పోలీస్, ఎన్పిడిసిఎల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 186 దరఖాస్తులు**
**ఫిర్యాదులను పరిష్కరించే బాధ్యత అధికారులదే**
**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం లో ప్రజల నుండి 186 పిర్యాదులు స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారులదే బాధ్యత అని,ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో తెలిపిన సమస్యలను పూర్తిగా తెలుసుకొని అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్డీఏ, విద్యుత్ శాఖ, భూసమస్యలు , భూ సేకరణ విభాగాలకు చెందిన పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్

**రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత**
**సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములవ్వాలి**
**సీసీఐ ఫ్యాక్టరీలో ఉచిత కంటి వైద్య శిబిరం**
**డ్రగ్స్ తో యువత జీవితాలు చిన్న భిన్నం**
**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 నగర నిజం :తెలంగాణ ప్రభుత్వ "ప్రజా పాలన"లో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కరణ్కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.సి.ఐ ఫ్యాక్టరీలో భారీ ఉచిత కంటి వైద్య శిబిరం మరియు డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాహన చోదకుల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు బాగున్నప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని పేర్కొన్నారు. డ్రైవర్ల అలసట, దృష్టి లోపం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. అలాగే, డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తోందని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని, అనుమానిత సమాచారాన్ని వెంటనే అధికారులకు అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి పొరపాట్లు చేయవద్దని హెచ్చరించారు. కంటి సమస్యలున్న డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పరీక్షల అనంతరం ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. చివరగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిశితంగా దృష్టి సారించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య,కరణ్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ వినోద్ రాథోడ్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, సర్పంచ్ రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, సీసీఐ జనరల్ మేనేజర్ సరోజ, ఇతర పోలీస్ అధికారులు, సిసిఐ అధికారులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "అభ్యుదయ కవిత్వం"పై విస్తృతోపన్యాసం




హయత్ నగర్, మార్చి 30 (నగర నిజం) హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం విస్తృతోపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "అభ్యుదయ కవిత్వం" అనే అంశంపై ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. సురేష్ బాబు ప్రసంగించారు. డా. సురేష్ బాబు మాట్లాడుతూ భావ కవిత్వపు ధోరణులను వ్యతిరేకిస్తూ అభ్యుదయ కవిత్వం ఆవిర్భవించిందని వివరించారు. సామాన్య ప్రజల అభ్యున్నతి కోసం శ్రీశ్రీ, పట్టాభి, కుందుర్తి వంటి కవులు తమ కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం రేకెత్తించారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సురేష్ బాబు మాట్లాడుతూ, సామాన్యుల జీవన పరిస్థితులను ప్రతిబింబిస్తూ వారిని ప్రగతివైపు నడిపించినది అభ్యుదయ కవిత్వమని అన్నారు. అనంతరం ఎం.ఏ తెలుగు ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, తెలుగు విభాగాధిపతి డా. బి. నరసింహ, అధ్యాపకులు డా. శశిధర్, ఎ. యాదయ్య, ఎ. మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు సుధాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘన నివాళి





వలిగొండ, మార్చి 30 ( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు సుధాకర్ రెడ్డి గారి దశదిన కర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుధాకర్ రెడ్డి గారు డి.ఈ (రిటైర్డ్)గా ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు దినేష్ రెడ్డి, దిలీప్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. సుధాకర్ రెడ్డి గారి మరణం స్థానికంగా అపార నష్టం అని పలువురు భావోద్వేగంగా పేర్కొన్నారు.

# రైతులకు శుభవార్త: వలిగొండలో ఫీడ్ బజార్ ప్రారంభం - పశువుల మందులు, ఫీడ్ ఒకే చోట!

## రైతు అభివృద్ధే లక్ష్యం... పశువుల సంరక్షణకు ఫీడ్ బజార్ సహకారం!"



వలిగొండ మార్చ్ 30( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఆరూరు ఎక్స్ రోడ్డు సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పశువుల దాన దుకాణం ఫీడ్ బజార్ హోల్‌సేల్-రిటైల్ షాప్ ఘనంగా ప్రారంభమైంది. రైతులకు అందుబాటులో, తక్కువ ధరలకు పశువుల ఫీడ్ మరియు మందులు అందించేందుకు ఈ షాప్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా ఫీడ్ బజార్ మేనేజర్ మరియు షాప్ యజమాని మాస్క నరసింహ అండాలు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ నాగరాజు, సిబ్బంది రాచర్ల వేణు మీడియాతో మాట్లాడుతూ-"వలిగొండ ప్రాంత రైతులకు ఒకే చోట అన్ని రకాల పశువుల ఫీడ్, మందులు అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యం" అని తెలిపారు. ఈ షాప్ ప్రత్యేకతలు:పాడి పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు అవసరమైన అన్ని రకాల ఫీడ్ మందులురైతులకు సరసమైన ధరలునాణ్యమైన ఉత్పత్తులుసాంకేతిక అవగాహనతో సేవలుప్రారంభోత్సవానికి విచ్చేసిన రైతులకు కంపెనీ తరపున ఉచిత ఫీడ్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఫీడ్ బజార్ కంపెనీ యజమాన్యాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాడి పశు రైతులు హాజరై, షాప్ సేవలను అభినందించారు.

# కమలానగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీకి బీఆర్ఎస్ నాయకుల ఘన సత్కారం

## బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు "చెన్నగౌని శ్రీధర్ గౌడ్," "గుత్తా లక్ష్మణ్ రెడ్డి" ఆధ్వర్యంలో




ఎల్బీనగర్, మార్చి 30 (నగర నిజం) హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో నివాసుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు "చెన్నగౌని శ్రీధర్ గౌడ్," "గుత్తా లక్ష్మణ్ రెడ్డి" ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. కాలనీ అభివృద్ధికి సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఈ కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సన్మానితులలో కాలనీ పెద్దలు టీవీ రావు, కాలనీ అధ్యక్షుడు జి. మదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుబ్బారావు, ఉపాధ్యక్షులు గణేష్, పుష్పాంజలి, కోశాధికారి దివాకర్ లింగం, సహాయ కార్యదర్శులు సంగ్రామ్, అర్చన, కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేష్ గౌడ్, జెక్కిడి సునీత రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లడం, శుభ్రత, నీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాల్లో కమిటీలు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దీపావళి శ్రీకాంత్, గుడాల సందీప్, జి. ఇంద్రకరణ్ రెడ్డి మరియు ఇతర నాయకులు, కాలనీ నివాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆశ వర్కర్లపై ప్రభుత్వం చిన్న చూపు

## ఆశా వర్కర్లతో పెట్టుకుంటే అంతే సంగతి
## బ్రతుకు భారంగా మోస్తున్న ఆశా వర్కర్లు
## అయ్యా రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను వేధించడమా?
## బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 నగర నిజం : ఆశ వర్కర్లపై ప్రభుత్వం చిన్న చూపు చూపిస్తుందని బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య అన్నారు. ఆశా వర్కర్లు తో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలేనని బి ఆర్ టి యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్లకి 18 వేల రూపాయలు నెలకు ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీ ఎందుకు నిలబెట్టుకోలేరని కృష్ణయ్య ప్రశ్నించారు?టిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పెంచిన జీతాలు ఇవ్వడానికే, మూడు, మూడు, నెలలు పెండింగ్లో పెడుతున్నారని ఇలా అయితే ఆశా కార్యకర్తలు ఎలా బతుకగలుగుతారని? కృష్ణయ్య ప్రశ్నించారు. 28వ తారీఖున తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం (బిఆర్టియు అనుబంధం) అలాగే దీ=ఖ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించిన బి ఆర్ టి యు నాయకులను, ఆశ నాయకులను, ఆశా కార్యకర్తలను, ఎక్కడికక్కడ,జిల్లాలల్లో ,హైదరాబాదులో, అక్రమంగా, దౌర్జన్యంగా, బలవంతంగా, ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, మహిళలని చూడకుండా అనేక పోలీస్ స్టేషన్లో నిర్బంధించి, అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు బి ఆర్ టి యు. తెలంగాణ ఆశ యూనియన్ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా బీఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్,కృష్ణయ్య ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యమంటే మహిళలను వేధించడమేనా? అని కృష్ణయ్య ప్రశ్నించారు? మార్చి 11వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు సంపూర్ణంగా సమ్మె చేస్తుంటే, పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలు ఇవ్వకుండా, అలాగే పెంచుతామన్న 18000/- రూ జీతం పెంచకుండా., ఆశాల సమస్యల పట్ల ఏ మాత్రం పరిష్కార దిశగా చర్యలు తీసుకోకపోగా, కక్ష సాధింపు చర్యలకు దిగడం, పట్ల ఆశా కార్యకర్తలు ఆగ్రహానికి, గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలు చనిపోతే కనీసం వాళ్ళని, వాళ్ళ కుటుంబాలను, ఆదుకోవడానికి 50 లక్షల బీమా, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు అందరూ పేదవారని, వాళ్ళ జీతాలు అతి తక్కువ అని, వారికి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జిల్లాలోని వివిధ పి హెచ్ సి డాక్టర్లు, నర్సులు ,ఆశా కార్యకర్తల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ, డ్యూటీలు చేయాలని ,ఒత్తిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, తీవ్ర పరిణామాలు, ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా, మనుగడ సాగించలేదని, గుర్తు చేశారు. ఒకవేళ కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు, రైతుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలు, మహిళల సమస్యలు ,ఇంకా అనేక రంగాల ప్రజల సమస్యలు, పరిష్కరించకుంటే, ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మట్టిలో కలవడం ఖాయమని, హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలకోరు ముఖ్యమంత్రి అని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అబద్ధాలు మాట్లాడుతూ కాలం వెళ్ళదీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం మూడు నెలల పెండింగ్ వేతనం 50 లక్షల ప్రమాద బీమా గ్రామాల్లో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు జిల్లాలో అధికారుల రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆశాల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, జిల్లా కార్యదర్శి అనిత, ఇందిరా, శ్యామల, అనురాధ, జ్యోతి నరసమ్మ, జమునా బాయి. విజయలక్ష్మి లావణ్య రాధిక లక్ష్మి అనూష , అనిత మరియు జిల్లాలోని ఆశా కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి
## రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 30 (నగరనిజం) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో యాసంగి సీజన్ లో పండించిన ధాన్యం కొనుగోలు చేయుటకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకు వచ్చిన వెంటనే తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సన్నరకం వరి, ముతక రకాలను వేర్వేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వేరు చేయాలని, ఎంట్రీని రోజువారీ ప్రాతిపదికన చేయాలన్నారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, ధాన్యం నిల్వలు తరలించేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టార్పాలిన్‌లు, ప్యాడీ క్లీనర్‌లు, తూనికలు, పొట్టు రిమూవర్, ఫీల్డ్ బ్యాలెన్స్‌లు, తేమ యంత్రం, వంటి అన్ని మౌలిక సదుపాయాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం హరీష్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా, పిడి డీఆర్డీఏ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, డీసీఓ సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# గడ్డమల్లయ్యగూడ నుండి కాగజ్ ఘట్ వరకు రోడ్డు మంజూరు చేయాలి

## ఆగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కందుకూరి జగన్
## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, మార్చి 30 ( నగరనిజం ) : మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ నుండి కాగజ్ ఘట్ గ్రామం వరకు రోడ్డు మంజూరు మంజూరు చేయాలని ఆగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కందుకూరి జగన్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన రంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యాచారం మండలం గడ్డమల్లయ్యగూడ నుండి మంచాల మండలం కాగజ్ ఘట్ వరకు ఉన్న రోడ్డును ఆర్ అండ్ బీ లోకి తీసుకోవడం జరిగిందన్నారు. అట్టి రోడ్డు గడ్డమల్లయ్యగూడ నుండి రిసార్ట్ వరకు కేవలం 2.9 కిలో మీటర్ల వరకు మాత్రమే తీసుకోవడం జరిగిందన్నారు. కావున అట్టి రోడ్డును కాగజ్ ఘట్ గ్రామం వరకు 5 కిలో మీటర్ల వరకు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాగజ్ ఘట్ గ్రామ సర్పంచ్ బాకారం శిల్పారెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



పముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి వారిని తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ముకునూర్ గ్రామ సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్

ఇబ్రహీంపట్నం / నగరనిజం

# యస్.సీ్స కార్పోరేషన్ రుణాలకు గడువు పొడిగింపు

## జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి అధికారి యండి , సిరాజుద్దీన్ అహ్మద్



వనపర్తి, జిల్లా (నగర నిజం) : మార్చి 30 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ద్వారా యస్.సీ్స కార్యాచరణ ప్రణాళిక 2025-26 సవరించిన పథకం కింద సబ్సిడి రుణాలకు దరఖాస్తు గడువును సోమవారం నాడు జిల్లా కార్పొరేషన్ ఈడీ సిరాజుద్దీన్ అహ్మద్ మరోసారి పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 08, 2026 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యండి సిరాజుద్దీన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా వనపర్తి జిల్లాకు రవాణా రంగంలో ఎలక్ట్రిక్ టూ వీలర్ 84 యూనిట్లు, ఒక్కోటి ఒక లక్ష రూపాయల వ్యయంతో మంజూరు చేయగా, అందులో 90 శాతం సబ్సిడి, 10 శాతం బ్యాంకు రుణం ఉంటుంది. అలాగే ఎలక్ట్రిక్ త్రీ వీలర్ 41 యూనిట్లు, ఒక్కోటి మూడు లక్షల రూపాయలతో అందించనున్నారు, ఇందులో 70 శాతం సబ్సిడి, 30 శాతం బ్యాంకు రుణంగా ఉంటుంది. పశుపోషణ రంగంలో పాడి పశువుల కోసం 45 యూనిట్లు, ఒక్కోటి 2.40 లక్షల వ్యయంతో మంజూరు చేయగా, ఇందులో 70 శాతం సబ్సిడి, 30 శాతం బ్యాంకు రుణంగా ఉంటుంది. బ్యాంకు రుణం లేకుండా వ్యవసాయ రంగంలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ 9 యూనిట్లు, ఒక్కోటి 7 లక్షల రూపాయలతో 100 శాతం సబ్సిడీపై అందించనున్నారు. అదనంగా 100 శాతం రాయితీతో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వేతన ఉపాధి కోసం 21 మందికి, స్వయం ఉపాధి కోసం 17 మందికి శిక్షణ అందించనున్నారు. దరఖాస్తుదారులు రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవపత్రం, ఆదాయ ధృవపత్రం, అవసరమైన లైసెన్సులు, వ్యవసాయ భూమి పత్రాలు సమర్పించాలి. వికలాంగులైతే సదరం ధృవపత్రం తప్పనిసరి. వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు, వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు అర్హతగా నిర్ణయించారు. శిక్షణ కార్యక్రమాలకు 18 నుంచి 35, 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. గ్రామీణ ప్రాంతాలకు సంవత్సర ఆదాయం 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాలకు 2 లక్షల వరకు ఉండాలి. దరఖాస్తు చేసిన వారు సంబంధిత మండల కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో రెండు సెట్ల పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసిన అభ్యర్థులు కూడా ఈ పథకానికి అర్హులని ఒక ప్రకటనలో తెలిపారు.

# జీవన్గీ మాజీ సర్పంచ్ నవనీత భర్త సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన

## తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 30:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని జీవన్గీ గ్రామ మాజీ సర్పంచ్ నవనీత భర్త సుదర్శన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సోమవారం రోజుమలక్ పేట్ లోని శ్రీహిత ఆసుపత్రిలో సుదర్శన్ రెడ్డిని కలిసి పరామర్శించారు. సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అతని తండ్రి సీనియర్ నాయకుడు మాణిక్ రెడ్డిని, అలాగే వైద్యులు ఆస్పత్రి ఎండి ఏలియాతో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కోలుకుంటున్న సుదర్శన్ రెడ్డికి మరింత మెరుగైన వైద్యం అందించాలని మహేందర్ రెడ్డి ఆస్పత్రి ఎండి వైద్యులకు సూచించారు. సుదర్శన్ రెడ్డి త్వరలోనే కోలుకుంటాడని మాజీ సర్పంచ్ నవనీతకు, కుటుంబ సభ్యులకు మహేందర్ రెడ్డి ధైర్యం చెప్పారు. మహేందర్ రెడ్డి తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను స్వాగతం పలికినమాజీ జడ్పీటీసీ, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు



గద్వాల జిల్లా నగర నిజం మార్చి 30 గద్వాల జిల్లాలో సోమవారం నాడు పర్యటన సందర్భంగా తమ స్వగృహానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కి పూలే బొక్కే ఇచ్చి,శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. పార్టీ బలోపేతం కొరకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు , అనంతరం వారు ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు.

# -అర్హులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం -
# ఎల్‌బీ నగర్‌లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన
# -మధుయాష్కి గౌడ్

## చింతలకుంట డివిజన్ నాయకురాలు కంచర్ల కవిత



ఎల్బీనగర్, మార్చి 30 (నగర నిజం): ఎల్‌బీ నగర్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో "టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్‌బీ నగర్ నియోజకవర్గ ఇంచార్జి మధు యాష్కీ గౌడ్" చింతలకుంట డివిజన్‌కు చెందిన సుజాత పట్నాయక్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కర్మన్‌ఘాట్ దేవాలయం ధర్మకర్త, "చింతలకుంట డివిజన్ నాయకురాలు కంచర్ల కవిత" సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం గొప్ప ఊరట కలిగిస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ల నర్సింహ యాదవ్, స్వర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవంలోకి మారితే దళితులకు ఎస్సీ హోదా రద్దు చేయడం ఇది రాజ్యాంగం విరుద్ధం ...!

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎమ్మార్పీఎస్ వ్యతిరేకం
## దమ్మంటే ఈ దేశంలో కుల వ్యవస్థను రద్దు చేయాలి
## ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ డిమాండ్




తెలంగాణ హైదరాబాద్ నగర నిజం మార్చి 30 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు): సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిత్యం క్రైస్తవ మత ప్రచారం చేస్తున్న పేరుగాంచిన పెద్ద పెద్ద పాస్టర్లు బ్రదర్ అనిల్ ,సతీష్ ,జాన్ వెస్లీ, లాజరస్, ఎవ్వరూ దళితులు కాదు అందరూ కమ్మ ,కాపు ,రెడ్డి ,బీసీలే అలాంటప్పుడు వాళ్ళ కులం రద్దు కానప్పుడు కేవలం భక్తులుగా ఉన్న దళితుల ఎస్సీ హోదా ఎందుకు రద్దు అవుతుంది. క్రైస్తవంలోకి వెళ్లినంత మాత్రాన దళిత క్రైస్తవులు చనిపోతే అగ్రకులాల పాస్టర్లు ఉండే స్థలం పక్కన సమాధి చేస్తున్నారా ఇది కదా వివక్షహిందూ మతం నుండి సిక్కులుగా బుద్ధిస్ట్ లుగా గా మారినటువంటి వాళ్ళ కులం హోదా మరనప్పుడు క్రైస్తావులకు మాత్రమే ఎందుకు కక్ష్య సాధింపు చర్య దశమ భాగం తీసుకుని పాస్టర్లు ధనికులుగా మారుతున్నారు పాస్టర్ల మాటలు విని దళితులు ఎస్సి హోదా కోల్పోతున్నారు దీనిపై పాస్టర్లు ఎందుకు ప్రశ్నించడం లేదు ఎందుకు రోడ్డు మీదికి రావడం లేదుఈ దేశంలో తిరుపతికి ,అయోధ్యకి, ద్వారకకి హిందువులో ఉండే అన్ని కులాల వెళుతున్నారు కానీ కేవలం ఒకే వర్గానికి చెందిన బ్రాహ్మణులు ఎందుకు పూజారులుగా కొనసాగుతున్నారు,దమ్మంటే దీన్ని రద్దు చేసి అన్ని కులాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ క్రైస్తవ సమాజం బైబిలు పట్టుకొని ప్రార్థనలు చేయడమే కాదు తమ ఉనికికె ప్రమాదం వచ్చినప్పుడు పోరాటాలు కూడా చేయాలి. అలాంటప్పుడే ఎమ్మార్పీఎస్ మద్దతు కూడా ఉంటుంది అని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ అలైవ్

## సి.సి.ఐ ఫ్యాక్టరీలో భారీ ఉచిత కంటి వైద్య శిబిరం, డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు
## జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా










నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 30:తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన"లో భాగంగా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.సి.ఐ ఫ్యాక్టరీలో భారీ ఉచిత కంటి వైద్య శిబిరం, డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐపీఎస్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాహన చోదకుల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు బాగున్నప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని పేర్కొన్నారు. డ్రైవర్ల అలసట, దృష్టి లోపం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. అలాగే డ్రగ్స్ మహమ్మారి యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తోందని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని, అనుమానిత సమాచారాన్ని వెంటనే అధికారులకు అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. రహదారి భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి పొరపాట్లు చేయవద్దని హెచ్చరించారు. కంటి సమస్యలున్న డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పరీక్షల అనంతరం ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. చివరగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిశితంగా దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, కరణ్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ వినోద్ రాథోడ్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, సర్పంచ్ రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, సీసీఐ జనరల్ మేనేజర్ సరోజ, ఇతర పోలీస్ అధికారులు, సిసిఐ అధికారులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

31 మంగళవారం,మార్చి,2026

# మెడికల్ విద్యార్థులకు ఆదరణగా ల్యాప్‌టాప్‌లు

## డా. నంబూరి విజయ శ్రీ చౌదరి సేవలు ప్రశంసనీయం



ఎల్బీనగర్, మార్చి 30 (నగర నిజం) తన ఆదరణ ఫౌండేషన్ ద్వారా పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం అందిస్తూ వస్తున్న "డా. నంబూరి విజయ శ్రీ చౌదరి," మరోసారి తన సేవా కార్యక్రమాలతో ముందుకొచ్చారు. మెడిసిన్ చదువుతున్న ఓ విద్యార్థినికి ల్యాప్‌టాప్‌ను అందజేసి ఆమె విద్యాభివృద్ధికి అండగా నిలిచారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. నంబూరి విజయ శ్రీ చౌదరి, విద్యార్థులకు స్వయంగా ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆధునిక విద్యలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని, ముఖ్యంగా మెడిసిన్ చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆదరణ ఫౌండేషన్‌కు మరియు డా. నంబూరి విజయ శ్రీ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రేమ పేరుతో మహిళలకు ఇబ్బంది గురి చేస్తే కఠిన శిక్షలు తప్పవు

## పానుగల్ ఎస్సై: కురుమయ్య



వనపర్తి జిల్లా:నగర నిజం మార్చి 30 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు )అమ్మాయిలను ప్రేమ పేరుతో వేధించడం, బెదిరించడం, మోసం చేయడం వంటి ఘటనలను అస్సలు సహించబోమని పానుగల్ ఎస్సై కురుమయ్య హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇటీవల ప్రేమ పేరుతో యువతులను మోసం చేయడం, వేధింపులకు గురి చేయడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. యువతులు ఎవరైనా తమను వేధిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని మోసాలకు పాల్పడుతున్న వారిపై కూడా ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.ప్రేమ పేరుతో మోసం చేయడం, బలవంతపు సంబంధాలు పెట్టుకోవాలని ఒత్తిడి చేయడం, వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారంతో బెదిరించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని అధికారులు పేర్కొన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిత్యం పర్యవేక్షణ ఉంచి, అనుమానాస్పద పరిణామాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రతకు విఘాతం కలిగించే వారిని కఠినంగా శిక్షించడమే లక్ష్యమని ఎస్సై తెలిపారు.

# ఇంద్రేశం మున్సిపాలిటీలో 'అక్రమ' నిర్మాణాల జోరు!

**ప్లాన్ ఒకటి..నిర్మాణం మరొకటి:జి ప్లస్ 2 అనుమతితో జి ప్లస్ 5 అంతస్తులు**

**టౌన్ ప్లానింగ్ అధికారులఅండదండలు' పుష్కలం!**

**కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు**


**మున్సిపల్ అధికారుల కాలయాపనపై ప్రజల మండిపాటు**













నగర నిజం మార్చి 30 సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాలిటీ అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి, అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నివాస ప్రాంతాల్లో కనీస సెట్‌బ్యాక్‌లు లేకుండా, అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీసేలా సాగుతున్న ఈ వ్యవహారంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అనుమతి నామమాత్రం.. నిర్మాణం ఇష్టారాజ్యం!

మున్సిపల్ నిబంధనల ప్రకారం జిప్లస్ 2 అనుమతులు పొందిన యజమానులు, క్షేత్రస్థాయిలో మాత్రం జిప్లస్ 3, జిప్లస్ 4, ఏకంగా జిప్లస్ 5 వరకు అంతస్తులను నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సి ఉన్నా, వారు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా చేతులు మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ ప్లాన్ కాపీలో ఉన్నదానికి, వాస్తవంగా జరుగుతున్న నిర్మాణానికి అస్సలు పొంతన ఉండటం లేదు.

### నోటీసులకే పరిమితం.. చర్యలు శూన్యం!

ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డిని వివరణ కోరగా, తాము అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశామని, చర్యల నిమిత్తం టాస్క్ ఫోర్స్ అధికారులకు లేఖ రాశామని చెబుతున్నారు. అయితే, కేవలం నోటీసులతోనే సరిపెట్టి అధికారులు కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు ఆగకపోవడం వెనుక టౌన్ ప్లానింగ్ అధికారుల మద్దతు నిండుగా ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి.

### కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయని వైనం

ఇంద్రేశం పరిధిలోని అక్రమ నిర్మాణాలపై బాధితులు మరియు స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. కలెక్టర్ ఆదేశాలను సైతం మున్సిపల్ అధికారులు బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం విశేషం. అధికారుల ఉదాసీనత వల్ల అక్రమ నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదాలకు పొంచి ఉన్న అవకాశం

ఇరుకైన వీధుల్లో అనుమతికి మించి అంతస్తులు నిర్మించడం వల్ల అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ ఇంజన్లు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాకుండా, సరైన డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడంతో భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఇంద్రేశం మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించాలి. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అనుమతికి మించి నిర్మించిన నిర్మాణాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెట్రోల్ బంక్ ముందు మున్సిపల్ ఆటోలు, ట్రాక్టర్లతో వినూత్న రీతిలో పన్ను వసూల్

## మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 30:ఆస్తి పన్ను కట్టకుండా మొండికేస్తున్న ఇలా హై పెట్రోల్ బంక్ యాజమానులకు మున్సిపల్ అధికారులు అనేక మార్లు నోటీలు నోటీసులు ఇచ్చిన కూడా స్పందించకుండాపన్ను మొండికేస్తూ వచ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి మున్సిపల్ ఆటోలు, ట్రాక్టర్లతో వినూత్న రీతిలో మున్సిపల్ సిబ్బందితో నిరసన తెలుపుతూ పన్ను వసూలు చేయించడం జరిగింది.ఈ ఘటన హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఇలాహి ఫీలింగ్ స్టేషన్ దగ్గర చోటుచేసుకుంది. పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను బకాయిల వసూలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే గడువు ముగిసినందున, వెంటనే స్పందించని పక్షంలో సదరు ఆస్తులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన నర్సప్పగూడ గ్రామ సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్





షాద్ నగర్ మర్చి 30 ( నగర నిజం ):నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల నుండి ఒకటో వార్డులో. జంగిలి పెంటయ్య ఇంటి నుండి మంగలి శంకరయ్య ఇంటి వరకు, సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య మరియు వార్డ్ సభ్యులు కలిసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామంలో ఒకటోవార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు నేడు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కొండాన్నగూడ సత్యం, మెండె కృష్ణ, నిరటి మహేందర్, కొంగర శేఖర్, నీరటి రాఘవేందర్ కొంగర సంధ్య, జెగ్గా పద్మమ్మ జంగిలి రక్షిత, ఎతినే కల్పన మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో వంటగ్యాస్ సరఫరాపై సంయుక్త ప్రకటన

నల్గొండ, మార్చి 30, (నగర నిజం) : నల్గొండ పట్టణంలో ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ సంస్థల తరపున విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో జిల్లా ఎల్పీజీ అసోసియేషన్ అధ్యక్షుడు పగిడి గోవర్ధన్ రెడ్డి పలు సూచనలు వెల్లడించారు.వంటగ్యాస్ సరఫరా పరిస్థితి ప్రస్తుతం మెరుగుపడిందని, త్వరలో పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుందని తెలిపారు. అవసరం లేకుండా వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేయకుండా ఆందోళన చెందవద్దని సూచించారు.గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో సీలు సరిగ్గా ఉన్నాయా, బరువు సరైనదా, ఎలాంటి లీకేజీలు ఉన్నాయా అనే విషయాలను నిర్ధారించుకొని మాత్రమే స్వీకరించాలన్నారు. ఎవరైనా అధిక మొత్తాన్ని డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీకి సమాచారం ఇవ్వాలని సూచించారు.గృహ వినియోగానికి ఇచ్చే వంటగ్యాస్‌ను హోటళ్లు వంటి వాణిజ్య అవసరాలకు వినియోగించవద్దని హెచ్చరించారు. అలాంటి ఘటనలు గమనించిన పక్షంలో పౌర సరఫరాల శాఖ అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యానికి తెలియజేయాలని కోరారు.గ్యాస్ బుకింగ్ చేసిన సీనియారిటీ ప్రకారమే సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. సిలిండర్ డెలివరీ సమయంలో రిజిస్టర్డ్ ఫోన్‌కు వచ్చిన ఓటీపీ లేదా డీఏసీ కోడ్‌ను డెలివరీ సిబ్బందికి తెలియజేసి సరైన వినియోగదారునికి సిలిండర్ అందిందని నిర్ధారించాలన్నారు.గ్యాస్ రికార్డుల్లో మీ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్ సరిగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని, తప్పులు ఉంటే వెంటనే గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి సరిచేయించుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ చేయించుకోని వారు త్వరగా పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళలు ఈ నేల నుంచి ఇస్రో వరకు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు : నైనా జైస్వాల్



నారాయణగూడ, మార్చి 30 (నగర నిజం) :నారాయణగూడలో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మహిళామణుల కేరింతలతో పద్మశాలి భవనం పులకించిపోయింది.ఈ కార్యక్రమానికి మహిళా అధ్యక్షురాలు దుష్యంతల హోస్ట్‌గా వ్యవహరించి సమగ్రంగా కార్యక్రమాన్ని నడిపించారు. ఆమె నాయకత్వంలో జరిగిన వేడుకలు సంఘంలోని మహిళల ఐక్యతను, ప్రతిభను ప్రతిబింబించాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ హాజరై తన అనుభవాలను పంచుకున్నారు. కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. మహిళలు, ముఖ్యంగా యువత తమ లక్ష్యాల సాధనలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు.మహిళల సాధికారత, స్వయం విశ్వాసం, విద్య ప్రాముఖ్యతపై ఆమె విశేషంగా ప్రస్తావించారు. యువత తమ సామర్థ్యాలను గుర్తించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాల్‌ను ఒక అవకాశంగా తీసుకుని ముందుకు సాగాలని ఆమె ప్రేరణాత్మకంగా వివరించారు.కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. విద్య, వైద్యం, సామాజిక సేవ, మీడియా రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ అనుభవాలను పంచుకుని సమాజంలో మహిళల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారి కందగట్ల శ్రీనిధి చేసిన భారతనాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. మహిళా మణులు ప్రదర్శించిన కార్యక్రమాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా నైనా జైస్వాల్ తో పాటు ఆమె తల్లి భాగ్యలక్ష్మిని మహిళా మణులు ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు తమకు ప్రేరణనిస్తాయని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహిళల అభివృద్ధి, విద్యాభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు.మహిళల సాధికారతకు అంకితభావంతో పనిచేస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం నిర్వహించిన ఈ మహిళా దినోత్సవ వేడుకలు సమాజంలో సానుకూల మార్పులకు దారి తీసేలా నిలవాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుంటక రూప, పోరండ్ల శారద, బసాని పద్మ, మిరియాల విశ్వరేఖ, పొట్టబత్తిని అరుణ, వాణి, కృష్ణ సంతోషి, గడ్డం కీర్తన, స్రవంతి, బొమ్మ ప్రవల్లిక, వర్ణలీల, వెంగళ పద్మ, వంగరీ స్వర్ణలత, డాక్టర్ సమత, అమరావతి, పోచం సుజాత, యశోద వంగ, చిలుకూరి మాధవి, పులి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో గులాబీ నేతల అరెస్టు

**బీఆర్ఎస్ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్ సహా పలువురు గులాబీ నేతల అరెస్టు**

**అరెస్టు చేసిన నేతలను పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**మంత్రి పొంగులేటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తే గులాబీ నేతలు**





రాజేంద్రనగర్, మార్చి 30(నగరనిజం ప్రతినిధి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో శంషాబాద్ కు చెందిన పలువురు పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ నేతల బృందం సోమవారం నాడు శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద రాఘవ కన్స్ట్రక్షన్స్ క్రషర్ మిషన్ ప్లాంట్ ను సందర్శించనున్నారని సమాచారం రావడంతో ఆ పార్టీ నేతల బృందం హుటాహుటిన రాఘవ క్రషర్ ప్లాంట్ కు చేరుకుంది. దీంతో అప్రమత్తమైన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు..... ఎక్కడికక్కడ బీఆర్ఎస్ పార్టీ నేతలను అరెస్టు చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను రెడ్డి, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ (శంషాబాద్ మాజీ ఎంపీపీ), పార్టీ సీనియర్ నేతలు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బూరు కుంట సతీష్, కొనమొల్ల శ్రీనివాస్, రఘు యాదవ్, చిన్న గండు రాజేందర్, వెంకట్ రెడ్డి, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ (పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్), వీరమల్లు హనుమంతు ముదిరాజ్, కొమ్ము గోపాల్, మహమ్మద్ గౌస్ పాషా, మంచర్ల చిరంజీవి, బాత్కు మహేష్ యాదవ్, షేక్ మహమూద్, బక్క శ్రీకాంత్ తదితర నేతలు ,కార్యకర్తలు కేటీఆర్ రాకను పురస్కరించుకొని రాఘవ కన్స్ట్రక్షన్స్ క్రషర్ మిషన్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. దీంతో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ సారథ్యంలో అప్రమత్తమైన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు.... గులాబీ పార్టీ నేతలను అరెస్టు చేసి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ పేరుతో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ వ్యాపారాన్ని తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను దోచుకుంటూ పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తున్న రాఘవ కన్స్ట్రక్షన్స్ వంటి అక్రమ మైనింగ్ వ్యాపారులను సహించే ప్రసక్తే లేదని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్, పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ప్రకటించారు.

NN
TV
TELANGANA
నగర నిజం